## ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలి: కలెక్టర్

జనగామ చౌరస్తా, నవంబర్ 13: ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య అన్నారు. జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను సోమవారం కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌లో ఉన్న వీడియో సర్వే లైన్స్ సిస్టం ద్వారా ఆయన పరిశీలించారు. వీడియో సర్వేలైన్స్, టోల్ ఫ్రీ నెంబర్ 1950, ఫ్లయింగ్ స్క్వాడ్, సీ-విజిల్, ఎన్ఐసీ కంట్రోల్ రూమ్‌ను విభాగాల వారీగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు అనిల్ కుమార్, రాంప్రసాద్, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఈడీఎం దుర్గారావు, సూపరింటెండెంట్ మన్సూరీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### KUDA PLOTS



★KUDA, GWMC అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్స్ చింతగట్టు క్యాంప్ దగ్గర తక్కువ ధరలలో అమ్మబడును. వివరములకు సంగీత. సెల్: 9866943026.
NTW-899

### HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

### WANTED




★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

### వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రోడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదిచండి సెల్: 8341679680.
NTW-315346

### కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291




నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# జనగామలోనే ఉంటా..

- నియోజకవర్గ అభివృద్ధి పనులకే ప్రగతి భవన్ వెళ్తా..
- ప్రజా సమస్యలపై స్పందిస్తా ..
- అర్ధరాత్రీ అందుబాటులోనే..
- నీలిమ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ప్రజలకు ఉచిత వైద్యం
- ఐటీ,పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే బాధ్యత నాదే
- సిద్దిపేట తరహా జనగామ ప్రగతి
- మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి చిట్‌చాట్

జనగామ, నవంబర్ 13(నమస్తేతెలంగాణ): 'తరి గొప్పుల పక్కనే మా సొంతూరు జిల్లాల పునర్వి భజనతో వేరైంది తప్ప నేను పరాయి వాడ్ని కాదు.. పక్కా లోకల్.. తెలంగాణ ఉద్యమంలో పోలీసుల దెబ్బలు తిని జైలు జీవితం గడిపిన అసలు సిసలైన ఉద్యమకారుడిని..ఇకపై నా స్థిర నివాసం జనగామే' అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన జిల్లా మీడియాతో చిట్‌చాట్ సమావేశంలో విద్యార్థి ఉద్యమం, తెలంగాణ సాధన పోరాటం, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసిన నడిచిన అనుభవాలు, జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏం చేస్తాననే అంశాలను పంచుకున్నారు. జనగామ జిల్లా కేంద్రంగా స్థిర నివాసం ఉంటా..కేవలం నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం మాత్రమే ప్రగతి భవన్ కి వెళ్తా.. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తా..అర్ధరాత్రి ఫోన్ చేసినా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మంచిని ఎవరి వద్దా నుంచి అయినా నేర్చుకుంటా..చిన్నా పెద్ద తేడా అనేది నాకు లేదని..ఇక నుంచి నీలిమ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ద్వారా జనగామ నియోజకవర్గ ప్రజల కు ఎంత ఖర్చైనా సరే ఉచిత వైద్య సేవలందించే బాధ్య త నాది అని అన్నారు. నాకు కృతజ్ఞత భావంతో ప్రచారం చేయడానికి ఇతర ప్రాంతాల నుంచి వస్తున్నా రు.. రోజుకు 20గంటలు ప్రజల కోసమే పని చేస్తా.. జనగా మ నియోజకవర్గంలోని మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. 2014లో ఎంపీగా, 2015లో పట్టభద్రుల ఎమ్మెల్సీగా, 2021లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్‌గా ప్రజ లకు అనేక సేవలందించా..ఇక ఎమ్మెల్సీ పరిధిలో 34 నియోజక వర్గాలు ఉంటే ఆయా నియోజక వర్గ ప్రజ లు, నాయకులు కూడా నన్ను ఆదరించారు..కాబట్టే ప్రతి జిల్లాకి వెళ్లాల్సి వచ్చేదన్నారు. సీఎం కేసీఆర్ మా టను తూ.చ తప్పకుండా పాటించే నమ్మకమైన వ్యక్తిగా నాకు పేరుందని, 2015లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించి 50 లక్షల సభ్యత్వాలు చేయించి మంచి పేరు తెచ్చుకున్నా నని పేర్కొన్నారు. నా పనితనాన్ని మెచ్చిన పెద్దసార్ (కేసీఆర్) అనేక పనులకు ఇన్చార్జిగా నియమించా రు..ఆ విజయాలే...రైతులకు ఆసరా లాంటి గొప్ప పథ కం రైతుబంధు, రైతుబీమా అమలు బాధ్యతలకు సంబంధించి రైతుబంధు సమితి చైర్మన్ పదవిని నాకు కట్టబెట్టారని స్పష్టం చేశారు. కొన్నేళ్ల పాటు పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా, మండలి విప్‌గా పనిచేశాను. పార్టీ ప్లీనరీలు, సభ్యత్వ నమోదు, ఎన్నికల ప్రణాళిక, బహి రంగ సభల నిర్వహణతో పాటు ప్రచార బాధ్యతలు చేపట్టి ఉత్తమ పనితనం చూపించానని చెప్పారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఎన్నికల ప్ర చార సభల నిర్వహణ



చిట్‌చాట్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బాధ్యతను కూడా నేనే స్వయంగా దగ్గర ఉండి చూసుకున్న..వరంగల్ ఎంపీ, పాలేరు అసెంబ్లీ ఉప ఎన్నికలు, జీహెచ్ఎంసీ, ఖమ్మం కార్పొరేషన్, 2019లో ఖమ్మం ఎంపీ, హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ఇన్‌చార్జిగా పనిచేసి ఆ స్థానాల్లో పార్టీ విజయానికి కృషి చేశానని వివరించారు. ఎన్ని కలు ఎక్కడ జరిగినా నా ఎన్నికలాగా కృషి చేశాను.. ఇక్కడ కూడా అదే వ్యూహం అనుసరిస్తున్న..ప్రతి ఊరు,వాడ, తాండాల్లో ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తున్నది ప్రజల ఆశీస్సులతో నేను గెలవడం పక్కాగా తేలిందన్నారు. నిరుద్యోగులున్న ఈ ప్రాంతా న్ని పారిశ్రామిక కారిడార్‌గా చిన్న, మధ్యతరహా, పెద్ద పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన జరిగే లా చూసే బాధ్యత నాదే అని అన్నారు. పామాయిల్ కంపెనీలు, రైస్ ఇండస్ట్రీ , నిరుద్యోగ నిర్మూలన కోసం ఐటీ హబ్‌ను తెచ్చే ప్రయత్నం చేస్తా.. ప్రభుత్వ నర్సిం గ్, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలను నిర్మాణం చేసుకుందాం అని హామీ ఇచ్చారు. జనగామ అనేది కేసీఆర్ మానస పుత్రికగా రాబోయే 5 ఏండ్లలో సిద్ది పేటకు దీటుగా జనగామ రూపురేఖలను మారుస్తా.. గ్రామ, మండల, నియోకవర్గ ప్రణాళికలను తయారు చేసుకొని నియోజకవర్గ సమగ్రాభివృద్ధి నా బాధ్యత.. గెలుపుపై పూర్తి ధీమాగా ఉన్నాను అని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లాలో 27 నామినేషన్ల తిరస్కరణ..

*జంగా రాఘవరెడ్డి, బండి సుధాకర్‌గౌడ్ నామినేషన్ పత్రాలతిరస్కరణ*

జనగామ, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): జనగామ జిల్లాలోని మూడు సెగ్మెంట్లలో మొత్తం 99 నామినేషన్లు దాఖలు కాగా, వివిధ కారణాలతో 27 నామినేషన్లను ఆర్వోలు తిరస్కరించగా, మిగిలిన 72 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ధ్రువీకరించారు. అందులో జనగామ అసెంబ్లీ స్థానానికి మొత్తం 32 నామినేషన్లు దాఖలైతే 5 నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 27 నామినేషన్లు సరిగా ఉన్నట్లు తేల్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానానికి మొత్తం 28 నామినేషన్లు దాఖలైతే వాటిలో 5 నామినేషన్లను తిరస్కరించగా, 23 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ప్రకటించారు. పాలకుర్తి అసెంబ్లీ స్థానానికి మొత్తం 39 నామినేషన్లు దాఖలైతే 17 తిరస్కరణకు గురికాగా, 22 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు ధ్రువీకరించారు. పాలకుర్తి అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన వరంగల్ డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తిరస్కరించారు. వీరు పార్టీ బీ-ఫారం, ఏ-పారం ఇవ్వకపోవడంతో తిరస్కరణకు గురయ్యాయి. బీఎస్పీ జనగామ అసెంబ్లీ నియోజకవర్గంలో తూడి సురేందర్, పాలకుర్తి సెగ్మెంట్‌లో సింగారపు సురేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో తాళ్లపల్లి వెంకటస్వామి నామినేషన్లు తిరస్కరించారు. వీరు పార్టీ బీ-ఫారాలలో వివరాలను పూర్తిగా నింపకుండా అసంపూర్తిగా వదిలేశారు.

## భర్తను చంపిన భార్య.. సహకరించిన అత్త, మరొకరు

**ముగ్గురి నిందితుల అరెస్టు**

బచ్చన్నపేట, నవంబర్ 13 : పథకం ప్రకారమే భర్తను చంపిన భార్య, సహకరించిన అత్తతో పాటు మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన మైలారం ప్రకాశ్, అతని భార్య బాలమణికి గతేడాది నుంచి గొడవలు జరుగుతున్నాయి. అనుమానంతో తరచూ కొడుతున్నాడని, తనను చంపేస్తా అంటున్నాడని బాలమణి తన తల్లికి చెప్పింది. ఎలాగైనా తన భర్తను చంపేయాలని తల్లి సహాయం కోరింది. ఈ నేపథ్యంలో పూలమ్మ తనతో సన్నిహితంగా ఉండే గుజ్జ పాండుకు విషయం వివరించింది. దీంతో పాండు ఈ నెల 5న తన ఎక్సెల్ వాహనంపై ప్రకాశ్‌ను ఎక్కించుకుని కొడవటూరు గ్రామం వైపు వచ్చాడు. వీరితో పాటు ప్రకాశ్ అత్త పూలమ్మ, భార్య కూడా ఆటోలో బచ్చన్నపేటకు వచ్చారు. అక్కడ మద్యం తీసుకుని కొడవటూరుకు వెళ్లే దారిలో మద్యంలో నిద్రమాత్రల పౌడర్ కలిపి ప్రకా శ్‌కు తాగించారు. ప్రకాశ్ స్పృహ తప్పగానే భార్య, పాండు కలిసి చున్నీతో మెడకు ఉరి వేయగా, అత్త కాళ్లు పట్టుకుంది. హత్యకు పాల్పడ్డ ముగ్గురిని అరెస్టు చేసి కోర్టుకు పంపించామని ఏసీపీ వెల్లడించారు. నర్మెట సీఐ సాయిరమణ, బచ్చ న్నపేట ఎస్సై సతీశ్, హెడ్‌కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుళ్లు జమాలుద్దీన్, నాగేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

# భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలి

- ప్రతి కార్యకర్త అభ్యర్థిగా భావించి ప్రచారం చేయాలి
- అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 13: ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ అధ్యక్షతన మండలంలోని శివునిపల్లి గ్రామంలో మండల స్థాయి విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిబద్ధతతో పనిచేసిన వారికి పార్టీ, ప్రభుత్వ పరంగా మంచి గుర్తింపు ఉంటుందని, ప్రతి కార్యకర్తే అభ్యర్థిగా భావించి ప్రచారం చేయాలని కడియం కోరారు. ఈ నెల 15 నుంచి17 వరకు గడప గడపకూ బీఆర్ ఎస్ కార్యక్రమం చేపట్టి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను, ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాగుతుందని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే అభి వృద్ధి పదేళ్లు వెనక్కి పోతుందన్న విషయాన్ని ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ అభిమానులు హజరయ్యేలా కార్యక్రమాలు చేపట్టాలని కడియం శ్రీహరి వారికి సూ చించారు. నేడు స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే బహిరంగ సభలో రేవంత్ రెడ్డి తమ ఎన్ని కల హామీలపై, మూడు గంటల కరెంటు చాలు అన్న మాటలపై నియోజకవర్గ ప్రజలకు వివరణ ఇవ్వా లని శ్రీహరి డిమాండ్ చేశారు. ఓటు లిస్టులో పేరు న్నంత మాత్రాన స్థానికత కాదని, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి మంచి చెడుల్లో పాలుపంచుకుంటూ వారికి అందుబాటులో ఉన్నవారు స్థానికత అవుతారని కడియం అన్నారు. హైదరాబాద్‌లో ఉంటూ, వ్యాపారం, రియల్ ఎస్టేట్ చేసుకుంటూ ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికలప్పుడే స్థానికత, నియోజకవర్గ దళితులు గుర్తుకు వస్తున్నారని, ఇన్నాళ్లు ఎందుకు గుర్తుకు రాలేదని కడియం శ్రీహరి ప్రశ్నించారు. ఈ నెల 20న స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రతిపక్షాల దిమ్మ తిరిగేలా ప్రజలు హాజరు కావాలని కడియం శ్రీహరి కోరారు. ఆదివారం మండలంలోని శివారెడ్డిపల్లి సమీపంలో గల ఎంజేఆర్ డాడా ఎదురుగా బహిరంగ సభకు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, ఎంపీపీ కందుల రేఖా గట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ఇనుగాల నర్సింహారెడ్డి, సింగపురం జగన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చేపూరి వినోద్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సారంగపాణి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ సభకు స్థలాన్ని పరిశీలిస్తున్న కడియం